# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.10.11.2024.**

## మహిళలు / బాలికల మిస్సింగ్ కేసులు చేదనకై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.

ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఉన్న మహిళలు / బాలికల (Women &Child) మిస్సింగ్ కేసులను త్వరితగతిన చేదించాలనే సదుద్దేశంతో నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్. గారు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటి వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని కేసుల గురించి వాటి స్థాయిల గురించి తెలుసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో సదరు మహిళలు /బాలికల (Women &Child) మిస్సింగ్ కేసులను త్వరితగతిన వారి ఆచూకీ తెలుసుకుని పరిష్కరించేందుకు నగర పోలీస్ కమిషనర్ గారి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, మహిళా ఎస్సై యు.హైమావతి మరియు సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

వీరు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న 114 మహిళలు, 07 బాలికలు మొత్తం 121 మిస్సింగ్ కేసులను సాంకేతిక మరియు ఆధునిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేసి చేదించడం జరుగుతుంది.

* * *